

## డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు | 375.00 |
| 2. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 160.00 |
| 3. | వేదమయ జీవనం | 56.00 |
| 4. | భారతీయ జీవితవిధానం | 33.00 |
| 5. | ప్రాక్టికల్ థియాసఫీ | 30.00 |
| 6. | శ్వాస ధ్యానము | 20.00 |
| 7. | నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 18.00 |
| 8. | అనుగ్రహ మాలామంత్రము | 35.00 |
| 9. | యూనివర్సల్ మైండ్ | 100.00 |
| 10. | అమృతత్వ విద్య | 88.00 |
| 11. | రహస్య జ్యోతిర్విద్య | 120.00 |
| 12. | పతంజలి యోగసూత్రాలు | 10.00 |
| 13. | స్వర్ణయుగము మాసపత్రిక పాత సంచికలు | 160.00 |
| 001. | సాయి భక్తుల జీవిత విధానం | 5.00 |
| 002. | సాయి అనుగ్రహానికి ఆచరణ సూత్రాలు | 5.00 |
| 003. | నా లక్ష్యము - నా సందేశము | 5.00 |
| 004. | ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే | 5.00 |

ప్రతులకు:
పి. సీతారాముడు, H/o. ఎస్. సత్యనారాయణరాజు,
8-3-5, ఆర్టీసీ డిపో వెనుక రోడ్, భీమవరం - 534 203.
ఫోన్ నెం. 08816 - 231755, 9440753115

# NATURE IS ALWAYS RIGHT

# ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే !



డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

## ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే

ఎడిటర్: పి. సీతారాముడు

ప్రథమ ముద్రణ : 20.11.03.
ద్వితీయ ముద్రణ : 4.1.04.

వెల: రూ. 5.00

ప్రతులకు:

పి. సీతారాముడు,
H/o. ఎస్. సత్యనారాయణరాజు,
8-3-5, ఆర్టీసీ డిపో వెనుక రోడ్,
భీమవరం - 534 203, ప.గో. జిల్లా.
ఫోన్ నెం. 08816 - 231755
9440753115

ఎమ్. విజయా విశ్వనాథ్,
ఫ్లాట్ నెం. 1, ఆంధ్రా బ్యాంక్ కాలనీ,
మలక్‌పేట,
హైదరాబాద్ - 500 036.
ఫోన్ నెం. 040 - 55821954

డి.టి.పి.:
ఇంద్ర, భీమవరం.

పబ్లిషర్స్:
విశ్వకర్మ పబ్లికేషన్స్, భీమవరం.

ప్రింటర్స్:
సాయి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, భీమవరం.



చేతనత్వ విజ్ఞాన జ్యోతి - 4

# నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్

నెల్లూరు జిల్లా కాకివాయిలోని శ్రీ హంస రామ ఆశ్రమంలో
11.5.97 నుండి 15.5.97 వరకు జరిగిన గోవర్ధనగిరి ఉత్థాన శిబిరంలో
మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము (సంక్షిప్తంగా)

mission RK
SSS-Hyderabad.
Phone: 2[illegible]474

## సమర్పణ

1. శ్రీమతి డి. రంగనాయకమ్మ హైదరాబాద్ రూ. 1,000-00

శ్రీ మలసాని శ్యామల, వెంకటేశ్వర్లు దంపతులు,
ఒంగోలు వారి సౌజన్యంతో

ఓం ............. ఓం ............. ఓం .............

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

---

కేంప్ నుంచి ఇంటికి వెళుతున్నప్పుడు కొన్ని విషయాలను పునరావలోకనం చేసుకుని, అసలు మనం చేస్తున్నదేమిటి అనేది అర్థం చేసుకుందాం.

మనది ఒక ఆధ్యాత్మిక సంస్థ కాదు.

మీకు వచ్చే అనేక సందేహాలు ఎందుకొస్తాయంటే, మీరు మిగతా ఆశ్రమాలతో దీనిని పోల్చుకుంటున్నారు.

⌖ మిగతా ఆశ్రమాలకి, దీనికి ఏ విధమైనటువంటి పోలికా లేదు.

ఇది ప్రకృతిలో జరిగే విషయాలను మీకు తెలియజేయటానికి,
కలుసుకోవటానికి వీలుగా ఏర్పరచబడిన ఒక స్థలం మాత్రమే.

**చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి,**

ఇది ఒక దేవాలయము కాదు,
ఇది ఒక ఆధ్యాత్మిక సంస్థ కూడా కాదు.

ప్రకృతిలోని శక్తులను ఒక లేబరేటరీలో రీసెర్చి చేసి, అనుసంధానం చేసిన తరవాత వాటిని బాహ్యజగత్తులో ఉపయోగిస్తాం. తద్వారా అవి అనేక మందికి ఉపయోగపడుతున్నాయి. ఒక ట్యూబ్‌లైటు ఎంత మందికి వెలుగిస్తోంది? ఒక ఫ్యాను ఎంత మందికి గాలి ఇస్తోంది?

మన జీవితాలు అలా మారాలి. అదీ మన ఉద్దేశ్యం.

**మన జీవితాలు అలా మారాలంటే,**

మనం ముందు జీవించటం నేర్చుకోవాలి.

మనం జీవించటం లేదు, జీవింపబడుతున్నాం.



ప్రక్కవాళ్ళు మన గురించి ఏమనుకుంటారో, నాన్న ఏమంటాడో,
పెళ్లాం ఏమంటుందో, చెల్లెలు ఏమంటుందో,
సమాజం ఏమంటుందో అనే విపరీతమైన భయాలు మనకి.

**ఎందుకు భయం?**

అలా పెంచబడ్డాం మనం. ముందు అది అర్థం చేసుకోండి. దైవీ సంపత్తిలో మొట్టమొదట మీరు నేర్చుకోవల్సిన విషయం ఏమిటంటే,

అభయం!

నా 8వ యేట మొట్టమొదటిసారిగ అప్పుడే స్కూల్లో అడుగు పెట్టాను. ప్రొద్దున 10 గంటలకి సెంట్రల్ హిందూ స్కూలు, నడిచి వెళ్ళాలి. ప్రొద్దున 4 గంటలకే లేచిపోయి నడిచి వెళ్ళాన్నేను. 6 గంటలకి స్కూలు ఆవరణలో ఉన్నాను. స్కూలు ఎన్ని గంటలకి అంటే, 10 గంటలకి. ఇప్పటికీ మా స్నేహితులకి నాతో ప్రయాణం చేయటమంటే ఇబ్బందే పాపం.

ఒక గంట ముందు రైల్వేస్టేషన్‌లో ఉండాలంటాన్నేను.

భయం! ఎందుకా భయం అనేది మనం అర్థం చేసుకుంటే ఆ భయం ఉండదేమో! భగవద్గీత 16 వ అధ్యాయంలో శ్రీకృష్ణుడు మొట్ట మొదట చెప్పిన లక్షణమే అది, అభయం. మొదట అది నేర్చుకోండి మీరు.

ఆ పండితుడేమంటాడో, ఈ శాస్త్రజ్ఞుడేమంటాడో, మనం ఇలా ఉచ్చారణ చేస్తున్నాం, ఈ ఉచ్చారణ రైటో కాదో? మీ కనవసరం అదంతాను. మీరు చేస్తున్నది రైటే అనే ధైర్యం, సాహసం కావాలి ముందు మీకు.

**ఎప్పుడొస్తుంది ఆ సాహసం?**

ప్రకృతికి అనుగుణ్యంగా మీరు జీవించటం నేర్చుకుంటే.

**ప్రకృతికి అనుగుణ్యంగా జీవించటం అంటే ఏమిటో అర్థం చేసుకోండి,**

విజయవాడ నుండి గుంటూరు రావటానికి చాలా మంది ఏముంది, బస్సెక్కి రావటమేకదా అంటారు. బస్సెక్కి వచ్చేస్తున్నారు మీరు. మీ ఉద్దేశ్య మేమిటి, మీరు రావాలి అనుకున్నారు కనుక వస్తున్నారు. అది తప్పు.

ప్రకృతి మిమ్మల్ని రానిచ్చింది అని మీరు గుర్తించటంలేదు.

ఆ బస్సు టైర్ పంచరయితే చాలు మీరేం చేయలేరు. ఒక ఘెరావ్ వస్తే

ఆగిపోతుంది. చాలా అడ్డంకులు ఉంటాయి, మీరు ఎక్కాల్సిన బస్ టైమ్‌కి ఆటోడ్రైవరు మిమ్మల్ని అక్కడికి చేర్చకపోతే మీ ప్రయాణం ఆగిపోతుంది.

- ఈ విశాలమైన పకృతి అనేక రకాలుగ మీకు అడుగు, అడుగునా సహకరిస్తేనే మీరు ఏదైనా ఒక పనిచేయగలుగుతున్నారు.

అది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

- మనిషికి ఆర్థిక సమస్యలు ఉన్నా, ఆరోగ్యపరమైన సమస్యలు ఉన్నా, కుటుంబపరమైనటువంటి సమస్యలు ఉన్నా, వీటన్నింటికి ఆధార భూతమైనటువంటి ఒక మంత్రం ఉంది.

ఈ మంత్రాన్ని కనుక మీరు ఉపయోగించుకోగలిగితే,
ఆ సమస్యలు ఏమవుతాయో నేను చెప్పలేనుకాని,
ఆ సమస్యల ప్రభావం మీ మీద ఉండదు.

**ఆ మంత్రం ఏమిటంటే,**

నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్
ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే !

రైల్వే గేటు వేసేసినప్పుడు చాలామంది ఎంత గందరగోళం పడిపోతారో, గేటు తీయించుకుని మరీ వెళతారు. టైమ్ ఉండి, గేటు తీయించుకోగలిగితే, తీయించుకోండి. దానిని నేను వద్దని తప్పు పట్టుకోవటంలేదు. అది కూడా నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్. మీ మాట వినే గేట్‌మేన్ అక్కడ ఉండి, వాడు తెరవటమన్నది కూడా ప్రకృతి మీకు అక్కడ పెట్టినటువంటి ప్రసాదమే కదా? అంచేత,

- మీకు ప్రకృతి ఇచ్చిన ప్రతీ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి తప్ప, లేనిది ప్రకృతి నుండి పొందుదామనే కోరిక ఉండకూడదు.

ఈ ఒక్క మంత్రాన్ని మీరు అర్థం చేసుకోగలిగితే చాలు.

నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్.
ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే

మీరు మార్చలేరు దాన్ని. దానినే చాలాసార్లు శ్రీకృష్ణుడు భగవద్గీతలో "కాలోస్మి" అని "నేనే కాలాన్ని" అని చెప్పాడు. ఈ క్షణంలో మనం ఇక్కడ ఉన్నాం. ఈ క్షణంలో నేను గుంటూరులోను, మీరు మీ ఊళ్ళ దగ్గర ఉండలేరు.



ఈ క్షణంలో ఇది కరెక్టే. ఈ క్షణాన్ని మీరు మార్చలేరు.

**కాని మీరు దేనిని మార్చగలరు?**

రాబోయే క్షణాన్ని మార్చగలరు.

మీరు ఇక్కడే ఉంటారా, లేకపోతే రాబోయే క్షణాల్లో బస్సెక్కి మీ ఊరు వెళ్ళిపోతారా అనే నిర్ణయం మీకుంది. ఇది అర్థం చేసుకోండి.

- మనం ఎప్పుడూ కూడ పాత సంఘటనల బరువులో జీవిస్తాం.

"మాష్టారు నిన్న కోప్పడ్డారు, ఆ సంఘటన జరిగిపోయింది!" దానిని గురించి కాదు మీరు ఆలోచించాల్సింది, ఈ క్షణంలో మనము ఏం చేయాలి? ఏ విధంగా జీవించాలి? అది మీరు ఆలోచించాలి.

**కరెక్ట్‌గా నిర్ణయం మీరు ఎప్పుడు తీసుకోగలుగుతారంటే,**

ఇప్పుడున్న పరిస్థితి కరెక్టే అని మీరు నమ్మితే.

"నాకు అవకాశం లేదు. నాకు వీలులేదు. నేనే కనుక ఎమ్మెల్యేని అయి వుంటే, నేనే కనుక హోమ్ మినిష్టర్‌ని అయివుంటే ఈ ఆశ్రమం ఇలా ఉండేదా?" ఇవన్నీ అర్థరహితమైన ఆలోచనలు.

ఇప్పుడు ఉన్నది ఉన్నట్టు స్వీకరిద్దాం మనం.

**స్వీకరించిన తర్వాతేం చేయాలి మనం?**

దీనిని మార్చుకోవటానికి ప్రయత్నించాలి.

దీనిని మార్చుకోవటానికి ట్రైచేయటమంటే ఆశ్రమాన్ని కాదు మార్చటం, మీ ఆలోచనా విధానం ముందు మారాలి.

మీరు మారండి. మీరు మారితే పరిస్థితులు మారతాయి.

- పరిస్థితులను మార్చగలిగే ఆలోచనాశక్తి, సంకల్పశక్తి మీకు ఉన్నాయి. ఆ సంకల్పశక్తితో పరిస్థితులను ఏ విధంగా అయినా మార్చేసుకోవచ్చు.

కాని మీరు అడిగిన దానిని బట్టి, మీ సంస్కారాలను బట్టి, మీకు ఇది వరకు ఉన్న బ్యాక్‌గ్రౌండ్‌ను బట్టి ఆ మార్పుకి టైమ్ పడుతుంది.

ఇప్పుడు నేను సంగీతజ్ఞుడ్ని అయిపోవాలంటే ఈ జన్మలో అవలేను. కొన్ని జన్మల వరకు సంగీతజ్ఞుడ్ని అవటానికి నా జీవితాన్ని వెచ్చిస్తాను అని నిర్ణయించు

కుంటే, కచ్చితంగా ఏదో ఒక జీవితంలో నేను సంగీతజ్ఞుడ్ని అవుతాను. ఈ ఉదాహరణ చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

✧ మన భారతజాతి మీ ప్రతీ కోరిక తీరుతుందని గ్యారంటీ యిస్తోంది.

కాలం నిర్ణయించదు, కాలాన్ని మీరు నిర్ణయించుకుంటారు.

మీ ఆవేదన, మీ యొక్క పరిశ్రమ బట్టి
కాలం తగ్గుతూ ఉంటుంది, పెరుగుతూ ఉంటుంది.

ఇక్కడ మనం చేస్తోన్నది జాగ్రత్తగా అర్థం చేసుకోండి. సకల సమర్థ సద్గురువాణి విశ్వవిద్యాలయం అని ఆ పేరు పెట్టటానికి ఒక కారణం ఉంది. చెప్పాను కదా, నాకు గురువుల సంఖ్య చాలాఉంది. ఏ గురువు చెప్పినా ప్రతీ సాధనని పరిపూర్ణతకి తీసుకుని వెళ్లకుండా ఉండలేదు. వాళ్ళు ఏ విధమైనటువంటి ఫలితాలు ఇస్తుందని చెప్పారో, అంతకంటే కొన్ని చోట్ల ఎక్కువ ఫలితాలొచ్చాయి.

**కాని, నా బాధ ఏమిటంటే,**

వీళ్ళందరూ కూడా నన్ను తప్పుద్రోవ పట్టించారు. ఆ దారి నుంచి బయట పడటానికి కారకుడైన వ్యక్తినే నేను నా గురువుగా స్వీకరించాను,

శ్రీరామశర్మ ఆచార్య

**ఏవిధంగా శ్రీరామశర్మ ఆచార్య నన్ను బయటపడేశారంటే,**

గురువులు చెప్పినటువంటి విద్య మాత్రమే మనం స్వీకరించాలి తప్ప,
గురువుని, అంటే ఆ శరీరాన్ని స్వీకరించకూడదు.

మనం చేసేటటువంటి తప్పు అది. మిగతా అన్ని విద్యలలో మనం విద్యను స్వీకరిస్తున్నాం. గురువుని స్వీకరించామా?

ఎలిమెంటరీ స్కూల్ దగ్గర్నుంచి ఎమ్మెస్సీ లెవెల్ వరకు ఎంతమంది గురువులు మీకు పాఠాలు చెప్పారో? చాలామంది గురువుల యొక్క పేర్లు కూడా మీకు తెలీదేమో. కాని, ఎలిమెంటరీ లెవెల్ నుంచి చదువుకుంటూ వచ్చిన సబ్జెక్టు ఉందే, అది మర్చిపోము. ఆ తేడా గుర్తుంచుకోవాలి.

**ఈనాటి సమాజంలో**

ఒక గురువు ఉంటే రెండో గురువు ఉండకూడదు! ఒక మంత్రం ఉంటే రెండో మంత్రం ఉండకూడదు! ఎంత ప్రమాదకరమైన ధోరణి ఉందో!

mission RK
SSS-Hyderabad,
Phone: 23834474



ఆ ధోరణి నుంచి ముందు మీరు బయటపడగలగాలి.
ఇతరులను బయటపడవేయాలి.

ఎంచేత? భుక్తికి పనికివచ్చే ఈ కెమిస్ట్రీ, ఫిజిక్సు, వీటన్నిటిని మన యోగ భాషలో, వేదాంత భాషలో అపరా విద్యలు అంటాం. దీనిని నేర్చుకోవటానికి మీకు కనీసం 30, 40 మంది గురువులు ఉంటేకాని మీకు డిగ్రీ రాదు.

✧ అపరావిద్యలకే మీకు 20, 30 మంది గురువులు కావలసి వస్తే, సంపూర్ణ జగత్తుని అర్థం చేసుకోవటానికి పనికొచ్చే ఆధ్యాత్మిక విద్యని మీరు ఒక జన్మలో, ఒక గురువు దగ్గర పొందలేరు.

జన్మజన్మల సంస్కారాలను బట్టి, ఒక జన్మ తర్వాత ఒక జన్మ, ఒక జన్మ తర్వాత ఒక జన్మ పడుతుంది. లలితా సహస్ర నామం చాలా స్పష్టంగా చెప్తుంది, చరమే జన్మని తథా, చివరి జన్మలో శ్రీవిద్య మీకు అర్థమవుతుంది.

ఇప్పుడు నేను చెప్తున్నటువంటి విద్యని కంప్లీట్‌గా మీరు అర్థం
చేసుకోదల్చుకుంటే, దీనికే శ్రీవిద్య అని పేరు పెడతాం.

చివార్లో పేరు పెడతాం దానికి. ఎంచేతంటే, ఇప్పుడు శ్రీవిద్య అని నేను చెప్తే, ప్రచారంలో ఉన్న శ్రీవిద్యకి ఇప్పుడు నేను చెప్తోన్న శ్రీవిద్యకి లింక్ లేదు. ఇప్పుడు ప్రచారంలో ఉన్న శ్రీవిద్య మీకు ఉపయోగపడనటువంటి శ్రీవిద్య.

✧ నేను చెప్తోన్నటువంటి శ్రీవిద్య, నిజంగా మీకు 'శ్రీ'ని ఇచ్చే విద్య. ఈ విద్య ఒక జన్మలో రాదు. అనేక జన్మలలో వస్తుంది.

అందుకే, "మాష్టారు మాకు అర్హత ఉందా" అంటే, అర్హత లేకపోతే మీరు రారు అని మీతో చెప్తూఉంటాను. ఇది మీకు స్పష్టంగా అర్థమయితే టైమ్ వేస్ట్ చేయకుండా దారిలో పడిపోతారు. ఇదంతా ఎందుకు చెప్పుకొచ్చాను,

ఒక జన్మలోనే పూర్తి కానటువంటి ఆధ్యాత్మిక విద్యకి మీకు ఎంతమంది
గురువులు కావాలి? ఊహించుకోండి.

ఒక గురువుతో అవదది, గురుపరంపర ఉంటుంది.

✻ ఆ గురుపరంపర బట్టే మీకు బాహ్య జగత్తులో గురువులు లభిస్తూ ఉంటారు. అది కూడ అర్థం చేసుకోండి.

ఏ గురువు, మహాత్ముడు గురించి విన్నా, తప్పని సరిగా వాళ్ళ దగ్గరకు వెళ్ళండి.

వాళ్ళు చెప్తోన్నది వినండి. చెప్తోన్న దాంట్లో ఉపయోగపడేది తీసుకోండి.
వీరు గొప్పా, వాళ్ళు తక్కువా అని విశ్లేషణ చేయకండి.

ఏ గురువునీ మనం వదలం.

*ఎంచేత?*

ప్రకృతిలో ఉన్న సమస్తమైన జ్ఞానాన్ని ఒకే గురువు ప్రసాదించలేడు.

ఒక్కొక్క గురువు, ఒక్కొక్క విషయాన్ని, ఒక్కొక్కలాగ స్టైస్ చేస్తారు.

- మనకు అవసరమైనటువంటి, ఈ దేశ, కాలానికి అనుకూలంగా ఉన్న పన్నెండుగురు గ్రూప్ని నేను ఎన్నుకున్నాను. ఇంకా లేరా?

చెప్తున్నాను కదా, సకల సమర్థ సద్గురువాణీ, వాళ్ళందర్ని కలుపుకుంటాం మనం. కాని కలుపుకుని,

- గురువుల యొక్క శరీరాలను మనం పట్టుకోము. వాళ్ళు ఏ విద్యనైతే బోధిస్తున్నారో దానిని అర్థం చేసుకుని, ఆ విద్యని సొంతం చేసుకోవాలి.

సాధనారహస్యం అదే, ఆ విద్య మీ సొంతం అవ్వాలి.

మరి ఆధ్యాత్మిక విద్య మన సొంతం అవుతోందా?
అదీ మీరు ప్రశ్నించుకోవలసింది.

**ఆధ్యాత్మిక విద్య మీకు సొంతం అవ్వాలంటే,**

14 కండిషన్స్ ఉన్నాయి.

ఆ 14 కండిషన్స్ ఏమిటో గుర్తుంచుకోండి. ఇది గుర్తు ఉంటే మీరు ఎంత ముందుకు వెలుతున్నారో ప్రతీ రోజు మీరే అంచనా వేసుకోవచ్చు.

మానవ శరీరాన్ని అర్థం చేసుకోవటానికి
6 చక్రాలు, 5 కోశాలు, 3 గ్రంథులు ఉన్నాయి.
6+5 = 11, 11+3 = 14.

ఈ దిశలో వెళ్ళటానికి మీరు చేస్తోన్నటువంటి సాధన ఎందుకైనా ఉపయోగపడుతోందా? ఉపయోగపడితే కరెక్ట్ అది. పడకపోతే వేస్ట్. ఇప్పుడు సూర్య నమస్కారాలను, యోగాసనాలను ఫిట్‌నెస్ కోసం ఉపయోగిస్తున్నారు చాలా చోట్ల. నాకెంత బాధేస్తుందో.



యోగాసనాలు ఎక్సర్‌సైజెస్ కావవి.
యోగానికి సంబంధించినటువంటి పోస్చర్స్.

అందుకే మనం దత్తప్రదక్షిణాలు చేసినా, సూర్య నమస్కారాలు చేసినా, ఓం ద్రాం అనే సాధన చేసినా, ఖేచరీ ముద్ర చేసినా వాటిని మీ మనస్సులు మారాలి అని ఆధ్యాత్మికతతో లింక్ కలుపుతున్నాం. కానీ బాధ ఎక్కడొస్తోంది,

మనస్సులు మారటం లేదు.

- ప్రకృతి మనల్ని ఎక్కడ ఏ విధంగా ఉంచిందో, అదే కరెక్ట్ అన్న భావన రానంత వరకు ఆధ్యాత్మికతలో మీరు అడుగు పెట్టలేరు.

**మళ్ళీ చెప్తున్నాను అర్థం చేసుకోండి.**

షట్చక్ర జాగరణ, పంచకోశ జాగరణ జరగవచ్చు, 3 గ్రంథులు విడిపోవచ్చు, రావణాసురుడికి, హిరణ్యకశిపుడికి జరిగిందది. వాళ్ళందరూ సద్బ్రాహ్మలే.

కానీ, రాక్షసులుగా పేరు పొందారు.

రావణాసురుడు అనగానే రాక్షసుడు గుర్తొస్తాడు తప్ప, వాడు బ్రహ్మ యొక్క పుత్రుడే, అతడ్ని చంపినందుకు రాముడికి బ్రహ్మహత్యా దోషం చుట్టుకొంది అన్న సంగతి మనకి ఎప్పుడూ గుర్తురాదు. కారణం ఏమిటి?

ఆధ్యాత్మికత ప్రకృతితో జోడింపబడలేదు.

**నేను మీ దగ్గర కోరుకునేటటువంటి లక్షణం ఏమిటంటే,**

- మీరు ఎక్కడున్నారో అక్కడ సుఖంగా లేరు, ఆర్థిక సమస్యలు పీడిస్తున్నాయి, కుటుంబ సమస్యలు పీడిస్తున్నాయి, అయినా అది కరెక్టే, ఇటీజ్ రైట్ అన్న భావన మీరు అర్థం చేసుకోండి.

ఇది మిమ్మల్ని సంతోషపర్చటానికి చెప్పేటటువంటి మాటలు కాదు.
ఇదే నిజమైనటువంటి ఆధ్యాత్మికత, అది అర్థం చేసుకోండి మీరు.

మీ కష్టాలను మిగతా భక్తుల కష్టాలతో పోల్చి చూసుకుంటే ఏంటట?

అర్జునుడు, భీముడు, నకుల సహదేవులు, ధర్మరాజులాంటి వాళ్ళ భార్యని వాళ్ళ కంటి ముందే, వాళ్ళ తాలూకు వాళ్ళే అవమానిస్తూ ఉన్నారు.

ఇంతకంటే పెద్ద అవమానం ఈ కలియుగంలో మీరింకొకటి ఊహించగలరా?
జరిగిందా ఇట్లాంటి అవమానం ఎవరికైనా?

కలియుగం, కలియుగం అని ఉత్తినే మనం యుగాన్ని దూషిస్తాంగాని, ఊహించండి ఆ అవమానం ఎలాంటిదో! అందులో ఎలాంటివాళ్ళు? ఒక్కొక్కడు చీల్చి చెండాడగలడు అందర్ని. కాని ఎందుకు ఊరుకున్నారు?

"నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్" ప్రకృతి ఏమి చేసినా కరెక్టే చేస్తుంది.

మీకు అవమానం కావచ్చది. మీ అహంకారాన్ని అది తృప్తి పర్చలేక పోవచ్చు. రామాయణ, మహాభారతాల్లో మీరు నేర్చుకోవలసిందది.

శక్తి సంపన్నులు కారె పాండవులు?

కనీసం వాళ్ళు ప్రయత్నించవచ్చుకదా ద్రౌపదిని సంరక్షించటానికి. ప్రయత్నించక్కరలేదు.

❖ మీరు నిజంగా ప్రకృతి కరెక్టే అని ఎప్పుడైతే స్వీకరిస్తారో, పరిపూర్ణమైన స్వీకరణ ఎక్కడైతే వుంటుందో, అక్కడక్కడ ఆ గురువు యొక్క అనుగ్రహం మీకు ఆ కష్టాన్ని దాటిస్తుంది.

కష్టాన్ని దాటిస్తుంది. కష్టాన్ని తీసివేయాలో, వద్దో
ప్రకృతిని నిర్ణయించుకోనివ్వండి.

అదీ మనం నేర్చుకోవాలి, "నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్".

కష్టం రానివ్వండి. బాధగా ఉందా, బాధపడండి. పాండవులు బాధ పడలేదని ఎవరైనా చెప్పారా? ద్రౌపదికి అవమానం జరుగుతూవుంటే చాలా ఆనందంగా భజనలు, కీర్తనలు పాడుకున్నారా? లేదే! పళ్ళు ఎంతగా పట పట లాడించుకున్నారంటే, భయంకరమైన ప్రతిజ్ఞలు చేసుకున్నారు.

**కానీ, ఎప్పుడా ప్రతిజ్ఞలు తీరుస్తారు?**

ప్రకృతి దానికి అనువైన కాలం ఇచ్చినపుడు.

ఎన్ని సంవత్సరాల తర్వాత యిచ్చిందో ప్రకృతి తెలుసుకదా మీకు.

☆ మరి మనకి ఓ 2, 3 సంవత్సరాలు కష్టకాలం వచ్చే సరికి ఆ కష్టకాలాన్ని మీరు ప్రకృతి కరెక్టే అని ఎందుకు అనుకోలేకపోతున్నారు?

మీరు అనుకున్నా, అనుకోలేకపోయినా అది కరెక్టే. మీరు చెయ్యగలిగింది ఏం లేదు. అరటితొక్క మీద ఐన్‌స్టీన్ కాలుపెట్టాడు. అమ్మో ఈయన ఐన్‌స్టీన్, నోబుల్‌ప్రైజ్ విన్నర్, కాలు జారకూడదు అనేం ఉండదు ప్రకృతిలో.



సకల భాగ్యాలు అనుభవించగలిగే స్త్రీ, ద్రౌపది. శ్రీకృష్ణుడులాంటివాడు ఆమెకు దాసోహం. ఆవిడ యొక్క భక్తి అంత పరాకాష్ట. ఎప్పుడైనా కె.ఎమ్. మున్షీ వ్రాసినటువంటి "కృష్ణావతార" పుస్తకం దొరికితే చదవండి. ద్రౌపది యొక్క కేరెక్టర్ ఎలా ఉంటుందో మీకు తెలుస్తుంది. పుట్టటమే 16 యేళ్ళ వయస్సుతో సర్వాలంకార భూషితగా యజ్ఞకుండములోంచి ఉద్భవించిన స్త్రీ.

అటువంటి స్త్రీ సైరంధ్రిగా పనిచేయాల్సొచ్చింది.

**ఎందుకిది చెప్తున్నాను,**

నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ అనేదే భక్తుల చరిత్ర మనకు చెప్పేది.

ఎందుకిది ఇంత వివరంగా చెప్తున్నానంటే, "గడువు లోపల కొన్ని పనులు చేయలేకపోయాం కనుక నేను చేతకానివాణ్ణి" అంటున్నారు. మీరు చేతకానివాళ్ళో, కాదో నాకు తెలీదు. నాకు తెలిసిన విద్య ఏమిటంటే,

అదీ రైట్! మీరు చేయగలిగితే, ఓ.కె. చేయలేకపోయినా, ఓకేయే.

నా మనస్తత్వం అదే. మీ మనస్తత్వం కూడా అలా అవ్వాలి.
కానీ ఇక్కడ ఒక కండిషను ఉంది. ఏమిటా కండిషను,

☆ మీరు చేయవలసినంత ప్రయత్నము పరిపూర్ణంగా చేశారా, లేదా? నేను కోపగించుకున్నా, ఆనందించినా ఆ ఒక్క కండిషన్నే చూస్తాను.

రిజల్ట్ ఏమైందో నాకనవసరం.

ఒక పాంప్లెట్ ప్రింట్ చేస్తే, అందులో పది తప్పులుంటే,
దానిని నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ అంటే ఒప్పుకోను.

ఎందుకు కాదు? మరి ప్రూఫ్ రీడింగ్ ఎందుకింక?

☆ పరిస్థితి మీ చేతిలో లేనప్పుడు, మీరు శాయశక్తులా ప్రయత్నం చేసినప్పుడు కూడా పరిస్థితి మారకపోతే, అప్పుడు "నేచర్ ఈజ్ ఆల్వేస్‌రైట్".

ప్రకృతిని తల్లీ అంటాం మనం, మాతా అంటాం మనం. తల్లి ఎవర్నీ బాధపెట్టదు, బాధపెట్టలేదు ప్రకృతి ఎవర్నీ.

మీరు బాధపడతారు. ప్రకృతేం బాధపెట్టదు.

ఎండాకాలం ఎందుకొస్తుంది? రేపు పంటలు పండాలి కనుక. రేపు

పంటలు పండకపోతే మీకు తిండి ఉండదు. చల్లగా ఉందనుకోండి వాతావరణం, నెక్స్ట్ ఇయర్ నో ఫుడ్. అంచేత,

ప్రకృతి మాత యొక్క తీవ్రత కూడా మీకు వరదానమే.

ఇది అర్థం చేసుకుని ఇక్కడ్నుంచి వెళ్ళండి. మీ కష్టాలు తీర్చే బాధ్యత గురువుకి ఉంది, తీరుస్తాడు. ఏ భక్తుడికి తీర్చలేదో మీరు చెప్పండి? కానీ,

ఎప్పుడు తీర్చాలో గురువుని నిర్ణయించుకోనివ్వండి.

మీకు ఇష్టం ఉన్నా లేకపోయినా నిర్ణయం గురువుదే అది. మీరు చేయగలిగిందేం లేదు అక్కడ. యు ఆర్ హెల్ప్‌లెస్.

☆ కాని ఆ హెల్ప్‌లెస్‌నెస్‌లోనే ఆనందముంది. శిష్యుడి యొక్క హెల్ప్‌లెస్‌నెస్ గురువుకి ఎంత ముచ్చటగా ఉంటుందో!

కాని ఆ హెల్ప్‌లెస్‌నెస్‌లో కూడా మీరు చేయగలిగిన ప్రత్యామ్నాయ పరిస్థితులు మీరు ఎన్నుకున్నారా? ఇది మిమ్మల్ని మీరే క్వశ్చన్ చేసుకోండి.

❀ ప్రకృతికి అంతా తెలుసు. ప్రకృతి ఒడిలోవున్న మనం, చేయగలిగిన పనుల్ని మనస్ఫూర్తిగా, లోటు లేకుండా చేస్తూవుంటామనే ఏకైక దీక్ష, ఆధ్యాత్మికత.

దానికి ఈ ప్రయత్నం మనం చేస్తున్నాం. కాని ఈ విధంగా సంపాదించుకున్న ఆరోగ్యం మీకు ఎక్కడ ఉపయోగపడాలి? మీ ఇళ్ళల్లో ఉపయోగపడాలి.

ఇళ్ళల్లో ఉపయోగపడని ఆధ్యాత్మికత వేస్ట్.

నిజమైన సాధకుడు ఇంట్లో వాళ్ళకే కాదు, సమాజానికి కూడా ఉపయోగపడతాడు. కానీ, "నాకంటే గొప్పవాడెవడైనా ఉంటాడేమో చూసుకో" అని లోపల అహంకారం ఉందేమో చూసుకోండి.

❀ "రామకృష్ణకి ఇంకొకడు గతి లేడు, నన్ను తప్ప ఎవడ్ని పెట్టుకుంటాడు" అనుకుంటున్నారేమో! ఆ అహంకారంతో వస్తే మీరు దెబ్బతింటారు.

లేదు, "నేను పూర్తిగా సహాయపడతాను. కానీ, నన్ను మాత్రం చాలా మృదువుగా నిమరాలి" అంటే, కుదరదది. *పాత పడాల్సి వచ్చినప్పుడు పాత పడాల్సిందే.*

కాని ఒకటి మాత్రము దేనితోను సంబంధం లేకుండా నేను చెప్పగలిగేదేమిటంటే, ఇంత అద్భుతమైన వ్యక్తుల సమూహము నాకింత తొందరగా దొరుకుతుందని మాత్రము నేను కలగనలేదు. మీ ఆర్తిగాని, మీ భావనగాని అద్భుతంగా



ఉన్నాయి. కావల్సింది ఒకటే, కొంచెం అహంకారాన్ని మర్చిపోయి, మీ శరీరగతమైనటువంటి భావనలను మర్చిపోవాలి. నేను చేస్తున్నాను అనుకుంటున్నారు.

మీరు చేయటం లేదు, మీరు చేయలేరు. అదీ నేను చెప్పేది.

❀ మీరు చేయలేరు. మీ ద్వారా జరుగుతోంది, అది మీ అదృష్టం.
మేము చేస్తున్నాము అన్నది మర్చిపోండి.
మీ ద్వారా జరుగుతోంది, చాలా ఆనందించండి.

ఒక మహత్తరమైన కారణం కోసం మనం ఎంత చేయగలుగుతామో,
కలసి మెలసి అంతా చేస్తాము అనేటటువంటి దీక్షను తీసుకుంటూ,
ఇవాళ ఇచ్చినటువంటి మంత్రాన్ని మళ్ళీ గుర్తుంచుకోండి.

నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్

మీరు ఎప్పుడు, ఎక్కడ ఉన్నారో అదే కరెక్ట్.

గబగబా మీరు ఇక్కడికి వచ్చేయాలనుకున్నారు. కొన్ని కారణాల చేత రాలేకపోయారు. రాలేకపోయాను అని అనుకుంటూ కూర్చోకండి. మీరు అక్కడ ఉండటమే కరెక్ట్. కరెక్ట్ కనుకే ప్రకృతి అక్కడ ఉంచింది మిమ్మల్ని.

**కాని బాధవల్ల మీరేం చేస్తున్నారు!**

అక్కడ చేయవలసిన పనిని మీరు సక్రమంగా నిర్వర్తించలేకపోతారు. అది తప్పు. ఎక్కడ మీరు ఉన్నారో, అక్కడ మీ కార్యక్రమాలను చాలా కరెక్ట్‌గా నిర్వర్తించుకోండి. ఇక్కడ ఉంటే ఇక్కడ, అక్కడుంటే అక్కడ.

ఎక్కడున్నా కూడా పరిస్థితుల్ని మార్చుకోవటానికి చేసే ప్రయత్నం చేస్తూ,
పరిస్థితులు ఎలాగున్నా కూడా దానిని పూర్తిగా స్వీకరించటమే
నిజమైనటువంటి ఆధ్యాత్మికత.

ఇది మనస్సులో పెట్టుకుని వెళ్ళండి.

సత్సంగ్ mission RK
SSS-Hyderabad
Phone: 23834474